నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 14 మే 2024 | పేజీలు 8

## ఓటు హక్కును వినియోగించుకున్న చిత్తూరు జిల్లా కలెక్టర్




చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: సోమవారం చిత్తూరు నగరంలోని పోలింగ్ స్టేషన్ 44 బాపు బాల భవన్ నందు క్యూ లైన్‌లో నిలబడి తన ఓటు హక్కును వినియోగించు కుంటున్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్.

## తిరుపతి జిల్లా బార్ అండ్ రెస్టారెంట్ల అంతా సిండికేట్







- ప్రైవేట్ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులపై బాధితులు మందుబాబులు ఫిర్యాదులు చేసిన పట్టించుకోని వైనం
- బార్లకు వెళ్లాలంటే మందుబాబుల జోబులకు చిల్లే
- ఇష్టానుసారంగా రెట్టింపు ధరలతో మద్యం అమ్మకాలు
- మందు బాబుల జీవితాలతో చెలగాటాలు
- నిద్రావస్తలే జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు
- మామూళ్ల మత్తుకు అలవాటు పడి ఫిర్యాదులు అందిన పట్టించుకోని ప్రభుత్వ సంబంధిత ఎక్సైజ్ అధికారులు
- ఇకనైనా ఫిర్యాదుల అందిన బార్అండ్ రెస్టారెంట్లపై ఆకస్మిక దాడులు చేసి ప్రభుత్వ రేట్ల ప్రకారం మందుబాబులకు మందు అదే విధంగా చూడాలని మందు బాబుల విజ్ఞప్తి
- ఆదిశగా ప్రభుత్వ, రాష్ట్ర జిల్లా ఎక్సైజ్ సంబంధిత అధికారులు స్పందిస్తారని ఆశిద్దాం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జిల్లాలో అంతా సిండికేట్‌గా బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు. మా రారు వారికి ఇష్టం వచ్చినట్లు మద్యం ధర రేట్లు రెండింతలు పెంచి అమ్ముతూ బాధిత, మద్యం బాబుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఇదేమని బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులను మందుబాబులు ప్రశ్నిస్తే వారిపై దాడులకు దిగుతున్నారు. అంతేకాకుండా మీ దిక్కుందో చోటికి వెళ్లి చెప్పుకోండి మేం భయపడం మా ఇష్టం వచ్చినట్లు మద్యం ధరల అమ్ముతాం అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దీంతో మందుబాబులు చేసేదేమీ లేక దిక్కుతోచని స్థితిలో ముందుకు వెళితే గొయ్యి వెనుక వెళితే నుయ్యి అన్న చందాన తయారయింది వాళ్ళ దయనీయ పరిస్థితి. ఏకంగా పలు ఆరోపణలు ఎదురుకుంటున్న బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు చేస్తున్న దౌర్జన్యాలు , మద్యం రెట్టింపు ధరలపై సంబంధిత ప్రభుత్వ జిల్లా ఎక్సైజ్ సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే పరిస్థితిలో ఎక్సైజ్ అధికారులు లేదని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఒకపక్క దెబ్బలు మరోపక్క జోబులు చిల్లులు పడుతున్నాయని, అంతేకాకుండా నాసిరకం మందు తాగాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని బాధిత మందుబాబుల తెలిపిన సమాచారం మేరకు వివరాలకు వెళితే... తిరుపతి జిల్లాలో బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి మద్యం ధరలు పెంచేసి విక్రయిస్తున్నారు. అయితే ఎక్సైజ్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై విమర్శలకు తావిస్తున్నది. మందుబాబులకు ఆర్థిక ఇబ్బందులకు ప్రధాన కారకంగా మారింది. అసలే ఎన్నికల సీజన్ కావడంతో ఇష్టానుసారంగా మద్యం విక్రయాలు చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా ప్రైవేట్ బార్స్, ప్రభుత్వం వైన్స్ నిర్వహణ కొనసాగుతోంది. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయం చేస్తున్నారు. జిల్లా మొత్తం మీద ఓ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులను మందుబాబులు నిలదీశారు. జిల్లా బార్ రెస్టారెంట్ నిర్వాహకులు మిగతా 2లో

### ఉమ్మడి జిల్లాల్లో ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

- అక్కడక్కడ చెదురు మదుర సంఘటనలు మినహా అంతా ప్రశాంతం
- ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా క్యూలైన్లలో బార్లు తీరిన ఓటర్లు... ప్రధానంగా మహిళా ఓటర్లు... యువత
- తిరుపతి జిల్లాలో మొత్తం మీద 65.88% పోలింగ్
- శ్రీకాళహస్తిలో 72.34% - గూడూరులో 63.56%
- పటిష్టమైన పోలీస్ బందోబస్తు
- ఉమ్మడి జిల్లాలో ఒకటి రెండు చోట్ల టిడిపి- వైయస్సార్సీపి కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం
- ఉదయం కంటే మధ్యాహ్నం నుంచి గంట గంటకు పెరిగిన ఓటర్ల నమోదు శాతం



**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్ :** ఉమ్మడి జిల్లాలో అక్కడక్కడ చిదురు మధురు సంఘటనలు మినహ ప్రశాంత వాతావరణంలో 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా ఓటర్లు క్యూ లైన్లలో బారులు తీరి ఓట్లు వేశారు. ప్రధానంగా మహిళలతోపాటు యువత ఉండడం విశేషం. ఉదయం 7 గంటల నుండి ఓటర్ల శాతం పెరుగుతూ మధ్యాహ్నం మిగతా 2లో



### కమ్మవారిపాలెంలో పోలింగ్ బహిష్కరణ

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండలం కమ్మవారిపాలెం గ్రామస్తులు సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను బహిష్కరించారు. గత కొన్ని సంవత్సరాలుగా కమ్మవారిపాలెం గ్రామానికి సరైన రోడ్డు సదుపాయం లేకపోవడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా వర్షాకాలంలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర అసంపూర్ అసౌకర్యంతో బాధలు పడుతుండడం సర్వసాధారణం మిగతా 2లో

### తిరుపతిలో ప్రశాంతంగా పోలింగ్

- కొన్నిచోట్ల మొరాయించిన ఈవీఎంలు
- దొంగ ఓటర్లను పట్టుకున్న కూటమి నాయకులు
- అసంపూర్తిగా వసతుల కల్పన
- ఉదయం నుండే బారులు తీరిన ఓటర్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం చెదురు మొదురు ఘటనల మినహా ఎన్నికలు ప్రశాంతంగానే సాగాయి. తిరుపతి పరిధిలోని 274 పోలింగ్ బూత్‌ల్లో ఉదయం 6 గంటల నుండి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. కొన్ని పోలింగ్ బూత్ లలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు మొరాయించడంతో గంటలకు పోలింగ్ ప్రక్రియ ఆగిపోయింది. తమ ఓటు హక్కు వినియోగించుకుందామని మిగతా 2లో





## కమ్మవారిపాలెంలో పోలింగ్ బహిష్కరన

**(మొదటి పేజీతరువాయి)**

అయిపోయింది. గత పది సంవత్సరాల కాలంలో మా గ్రామానికి రోడ్డు వేయిస్తానని ఇచ్చిన మాటను తప్పిన ప్రస్తుత శాసనసభ్యునికి గాని, అంతకు మునుపు కాలంలో పరిపాలన నిర్వహించిన నాయకులకు కానీ తమను ఓటు వాడికి నైతిక హక్కు లేదని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వెలబుచ్చారు. 40 ఏళ్ల నుండి మా గ్రామానికి రోడ్డు లేదు, మంచినీటి వసతులులు లేవు, వర్షం వస్తే మా పరిస్థితి అగమ్య గోచరం అని, వర్షాకాలంలో పాఠశాలలకు వెళ్లలేక చదువులలో తమ పిల్లలు వెనుకబడి పోతున్నారని వారు ఆవేదన వెలబుచ్చారు. ఎవరైతే అభ్యర్థి వచ్చి మాకు వసతులు కల్పిస్తామని హామీ ఇస్తారో వారికే మా ఓటు వేస్తామని కమ్మవారిపాలెం గ్రామస్తులు తెలిపారు.

## సార్వత్రిక ఎన్నికలు

**(మొదటి పేజీతరువాయి)**

నుండి గంట గంటకు ఓటర్ల శాతం పెరుగుతూ వచ్చింది. సాయంత్రం 6 గంటలకు నిలబడి ఉన్న ఓటర్లు దాదాపు 7:30 నుంచి దాదాపు 8 గంటల వరకు ఓటర్లు క్యూ లైన్ లో నిలబడి ప్రశాంత వాతావరణంలో ఓట్లు వేయడం జరిగింది.అయితే ఉమ్మడి జిల్లాలో ఒకటి రెండు నియోజకవర్గాల్లో టిడిపి- వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తల నడుమ ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. అయితే మొత్తం మీద తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మొత్తం మీద ఎన్నికలు ముగిసేసరికి తిరుపతి నియోజకవర్గ పరిధిలో 63. 91%, అలాగే చంద్రగిరి 70.9% శ్రీకాళహస్తి 72.34% గూడూరు 63.56% వెంకటగిరి 69.2% సత్యవేడు65.34% ఓట్లు నమోదయ్యాయి. అలాగే చిత్తూరు 74.75% పలమనేరు 76.11% గంగాది నెల్లూరు 79.90% కుప్పం 75.78% పలమనేరు 76.11% పూతలపట్టు 77.17% పుంగనూరు 59.30% నగిరి 76.85% ఓట్లు పోలయ్యాయి. అయితే ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాలో ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుని రెండు జిల్లాలు ఎస్పీలు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరితోపాటు కేంద్ర రాష్ట్ర పోలీస్ బలగాలు పనిచేశాయి. అంతేకాకుండా ఉమ్మడి జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఓటర్లకు అవసరమైన అన్ని సదుపాయాలను ఆయా పోలింగ్ స్టేషన్లో కల్పించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.

## జీడి నెల్లూరులో 79.90 శాతం పోలింగ్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 79.90 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నట్లు ఆర్వో వెంకట శివ తెలిపారు. గంగాధర నెల్లూరు నియో జక వర్గంలో రెండు లక్షల 4 వేలు 948 మంది ఓటర్లు ఉండగా ఇందులో ఒక లక్ష 63 వేల 763 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు అలా 79.90 శాతం ఓట్లు పోలైనట్లు ఆయన తెలిపారు. ఎన్ని కలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు.

## ఆకతాయిల చేష్టలతో చెత్తకు నిప్పు

**- తీవ్రస్థాయిలో పొగతో**

**ఇబ్బందులు పడ్డ ప్రజలు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆకతాయిల వెక్కిలి చేష్టలతో చెత్తకు నిప్పట్టించారు. ఒక్కసారిగా తీవ్రస్థాయిలో ఒక కమ్ముకోవడంతో ఆ ప్రాంతం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానికుల సమాచారం మేరకు సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎన్నికల విధులలో పోలీసులు ఉండడంతో ఆకతాయిలు మహతి కళాక్షేత్రం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో చెత్త కు నిప్పంటించారు. ఎండ తాకిడి అధికంగా ఉండడంతో ఒక్కసారిగా భారీ మంటలు ఎగసపడి ఆ ప్రాంతంలో దట్టమైన పొగ ఏర్పడింది. మంటలు తీవ్ర స్థాయికి చేరుకోవడంతో అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. స్థానికుల సమాచారం మేరకు ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగలేదని ఫైర్ అధికారులు తెలిపారు.

# తిరుపతి జిల్లా బార్ అండ్ రెస్టారెంట్ల అంతా సిండికేట్

**(మొదటి పేజీతరువాయి)**



రెస్టారెంట్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి మద్యం ధరలు పెంచేసి విక్రయిస్తున్నా, ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టించుకోలేదని పలు విమర్శలకు తావిస్తున్నది. బీర్‌పై ఎంఆర్‌పీ కంటే ఎక్కువగా రూ.50, ఫుల్ బాటిల్‌పై రూ.180 నుంచి రూ.200 వరకు అమ్ముతున్నా పట్టించుకోవడం లేదు. దివాకర్ బార్ రెస్టారెంట్లో లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తుండడంపై మందుబాబుల నిలదీయగా, బార్ యజమానులు అంతా కలిసి నిర్ణయం తీసుకున్నారని వర్కర్లు చెబుతు న్నారు గతంలో కొన్ని బార్ అండ్ రెస్టారెంట్లపై స్థానిక యువకులు ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసిన విషయం విదితమే.ఆ సమయంలో బార్ అండ్ రెస్టారెంట్ వైన్స్‌షాప్ నిర్వాహకులు రెచ్చిపోవడం గమనార్హం. 'ఎవ్వరికి ఎం త ఇవ్వాలో అంత ఇస్తున్నాం. ఎవ్వరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. మా ఇష్టం వచ్చిన ధరకు అమ్ముతాం' అని వారు బాహాటంగానే చెప్పారంటూ బాధితులు తెలిపారు. ఎన్నికల సమయం. అందుకే అధిక ధరలకు అమ్మడం పరిపాటిగా మారిందని స్థానికులు అంటున్నారు. యాజమానిని ఫోన్‌లో వివరణ కోరేందుకు యత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. బార్ అండ్ రెస్టారెంట్ ప్రభుత్వ వైన్స్‌షాపుల్లో ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు మద్యం అమ్మడంతో పాటు బెల్ట్‌షాపులను ప్రోత్సహించడం ఎక్కువైపోయింది. కొన్ని వైన్ షాపుల్లో లభించని మద్యంబ్రాండ్లు బెల్ట్‌షాపుల్లో దొరుకుతున్నాయి. మద్యం ప్రియులు ఇదేమని అడిగితే.. ఉన్న స్టాక్ మొత్తం బెల్ట్ షాపుల నిర్వాహకులు తీసుకెళ్లారని. మేమేం చేయాలని.. చెప్పడం విస్మయానికి గురి చేస్తున్నది. అనంతపూర్ డివిజన్ పరిధిలోని కొన్ని మండలాల నుంచి అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ నామమాత్రంగా చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్స్ షాపులు, బెల్ట్ షాపుల్లో తనిఖీలు చేయాల్సి వస్తే ముందస్తు సమాచారం ఇచ్చాకే.. అధికారులు అక్క డికి వెళ్తారని.. అంతా పకడ్బందీగా ఇల్లీగల్ వ్యాపారానికి సహకరిస్తారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.ఫిర్యాదులు అందినా.. అనంతపూర్ జిల్లాలో సిండికెట్ మద్యం వ్యవహారం కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఒక మద్యం వ్యాపారి బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు సిండికేట్ చేసి ఈ వైన్స్‌లు నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. సిండికేట్ కావడంతో ప్రతి మద్యం బాటిల్‌పై రూ.20 నుంచి రూ.50 వరకు అదనంగా దండుకుంటున్నారు. ఈ విషయమై గతంలో ఫిర్యాదులు అందినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇకనైనా రాష్ట్ర స్థాయి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వచ్చి తనీఖీ చేసి తప్పౄొ%ఇక్కడి అధికారులతో అది సాధ్యం కాదని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే బార్ అండ్ రెస్టారెంట్ ప్రభుత్వ వైన్స్ దుకాణాలు లపై చర్యలు తీసుకోవాలని మందుబాబులు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ దిశగా సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందిస్తారని ఆశిద్దాం.

## తిరుపతిలో ప్రశాంతంగా పోలింగ్

**(మొదటి పేజీతరువాయి)**



పోలింగ్ బూత్ వద్దకు వచ్చి వేచి ఉన్న ఓటర్లు తీవ్ర అసహనానికి లోనై ఎన్నికల నిర్వహణ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు పోలింగ్ కేంద్రాల వద్ద షుగరు బిపి వంటి వ్యాధులు ఉన్న ఓటర్లు ఆగ్రహానికి లోనై ఎన్నికల అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్ సరళిని దెబ్బతీయడానికి అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బయట ప్రాంతాల నుండి దొంగ ఓటర్లను రప్పించి ఓట్లను వేయడానికి ప్రయత్నించారు. నగర పరిధిలోని ఇస్కాన్ టెంపుల్ వద్ద ఉన్న పోలింగ్ బూత్ లో బయట ప్రాంతాలకు చెందిన వారు పెద్ద ఎత్తున దొంగ ఓట్లు వేయడానికి ప్రయత్నించారని కూటమి నేతలు ఆరోపించారు. నగర పరిధిలోని జగన్మాత ప్రార్ధన మందిరం వద్ద ఉన్న పోలింగ్ బూత్ లో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని కూటమి పార్టీల నాయకులు అడ్డగించి పోలీసులకు పట్టించి ఫిర్యాదు చేశారు. దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన ఐదు మందిని పోలీసులు అరెస్టు చేశారు. మీ దొంగ ఓట్ల తంతుపై కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి సంబంధించిన నాయకులు పోలింగ్ ప్రశాంతంగా జరగకుండా ఆటంకాలు కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 117 పోలింగ్ బూత్ లో సీసీ కెమెరాకు అమర్చిన ప్లగ్ విరిగిపోయి పలువురు ఓటర్లకు విద్యుత్ షాక్కు కొట్టింది. దీనిపై పోలింగ్ అధికారులు వెంటనే సంబంధిత సిబ్బందికి సమాచారం ఇచ్చి పరిష్కరించారు. 250 బూత్ వద్ద స్థానిక కార్పొరేటర్ శేఖర్ రెడ్డి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కుమారుడు జగన్ పై దౌర్జన్యం చేశాడు. దొంగ ఓట్లు వేస్తున్నారన్న సమాచారంతో బూత్ వద్దకు చేరుకున్న జగన్ ను ఏజెంట్ గా కూడా లేని వ్యక్తివి ఎలా బూత్ లోనికి వస్తావు అంటూ శేఖర్ రెడ్డి అడ్డుకున్నాడు. అక్కడికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అనుచరుడు రామకృష్ణను శేఖర్ రెడ్డి కిందకు నెట్టివేశాడు. దొడ్డపురం వీధిలో దొంగ ఓట్లు వేసేందుకు వచ్చిన యువకులను సిఆర్పిఎఫ్ బలగాలు అడ్డుకోగా వారు బలగాలపై తమ విసురులు చూపడంతో పోలీసులు లాటి జులిపించారు. అక్కడక్కడ అధికార పార్టీ, కూటమి పార్టీల నాయకుల వాగ్వాదాలు మినహా తిరుపతి పట్టణంలో పోలింగ్ ప్రశాంతంగానే ముగిసింది. పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఆరోపణ వసతులు కల్పించడంతో ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల అధికారులు సరైన వసతులు కల్పించలేదని మండిపడ్డారు. రామానాయుడు స్కూలు వద్ద విధుల్లో ఉన్న కానిస్టేబుల్ తన పార్టీకి తాను ఫోన్ ఎత్తుకొని మాట్లాడుకుంటూ ఎన్నికల విధులను మరిచి తన లోకానికి వెళ్ళాడు. దీంతో ఏ బూతులోకి వెళ్లాలి అన్న సమాచారం తెలియక ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే జీవకోన తోపాటు నగర పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు సామియానా కూడా లేకపోవడంతో మండుటెండలో నీళ్లు లేక ఓటర్లు పడడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తిరుపతి నగరపాలక సంస్థలో విలీనమైన శెట్టిపల్లి గ్రామంలో ఓటింగ్ ఆరు దాటిన జరుగుతూనే ఉంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ వద్దకు చేరుకోవడంతో వచ్చిన వారి ఓట్లను వేయించడానికి అదనపు సమయం శ్రమించారు.

## రాత్రి కూడా కొనసాగిన పోలింగ్...

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ఏపీలో ఓటరు చైతన్యం వెల్లివిరిసింది. పల్లెలు, పట్టణాలనే పట్టింపులు లేకుండా ఓటు వేసేందుకు ప్రజలు క్యూలైన్లలో బారులు తీరారు.పోలింగ్ సరళిని గమనిస్తే గత మూడు అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైనట్లు తెలుస్తోంది. ప్రస్తుత పోలింగ్ ట్రెండ్ ప్రకారం 80 శాతం ఓటింగ్ దాటేలా కనిపిస్తోంది. 2024ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో సాయంత్రం ఆరు గంటలకే పోలింగ్ ముగుస్తుందని ఎలక్షన్ కమిషన్ ప్రకటించినా సాయంత్రం ఆరు గంటలలోపు క్యూలైన్లలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పించారు.దీంతో రాత్రి 8 గంటల వరకు కూడా పోలింగ్ ప్రక్రియ కొనసాగింది.దీంతో ఈసారి పోలింగ్ శాతం భారీగా పెరిగే అవకాశం ఉంది. తెల్లవారుజాము నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరడం ఓటుపట్ల ప్రజాచైతన్యానికి నిదర్శనం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఉప్పెనలా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చిన ఓటరు దేవుళ్లకు అన్ని రాజకీయ పార్టీలు వందనాలు తెలియజేస్తున్నాను.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంగళవారం దొడ్డపురం వీధిలోని 69 పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం శు భపరిణామం అని తెలిపారు.

## శ్రీ కొండ మల్లేశ్వర స్వామికి విశేష పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండమల్లేశ్వర స్వామిని సోమవారం ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. స్వామివారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివనామ కీర్తనలతో భక్తులను అలరింపజేశారు

## తెదేపా వైకాపాల మధ్య వాగ్వాదం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అన్నూరు పోలింగ్ కేంద్రాల వద్ద తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్, వైయస్సార్ పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం బూత్ కమిటీ కన్వీనర్ నారాయణరెడ్డి మధ్య సోమవారం వాగ్వివాదం చోటు చేసుకుంది, పోలింగ్ కేంద్రం ఓటు వేయడానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి థామస్, వైయస్సార్ పార్టీ బూత్ కన్వీనర్ నారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ప్రైవేట్ వ్యక్తులతో పోలింగ్ కేంద్రం ఎందుకు వచ్చారని ప్రశ్నించడంతో పరిస్థితి ఉద్రుతకు దారి తీసింది. వైయస్సార్ పార్టీ బూత్ కమిటీ కన్వీనర్ తన షర్ట్‌కు సిద్ధం స్టిక్కర్ అతికించి ఉండడంతో ఘర్షణ వాతావరణ చోటు చేసుకుంది. అనంతరం పోలింగ్ కేంద్రం వద్దకు పోలీసులు అదుపు చేశారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తామస్ ప్రైవేట్ వ్యక్తులతో అరాచకం నిర్వహిస్తారేమో అని ఆరోపణలు చేశారు.

**ఓటు సద్వినియోగం చేసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు :** మండలంలో తమ తమ ఓటు హక్కును ఎమ్మెల్యే అభ్యర్థులు వినియోగించుకున్నారు. అన్నూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ వారి కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం పాదిరి కుప్పం పంచాయతీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి దంపతులు, వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి, అదే పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దెయ్యాల రమేష్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఒక గంట పాటు ఈవీఎం పని చేయకపోవడంతో ఆలస్యమైంది, కొన్ని పంచాయతీలలో చెదురు మొదలు సంఘటనలు చోటు చేసుకుంది. ఘర్షణ జరిగిన గ్రామాల్లో పోలీసులు అదుపు చేశారు.





## మార్పుకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు

**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి**



తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా డాలర్ దివాకర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి తమ స్వగ్రామం పెరుమాళ్ళపల్లిలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. అనంతరం చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గల వ్యాప్తంగా పోలింగ్ సరళిని పరిశీలించి, ఏజెంట్లుకు తగు సూచనలు చేశారు. దివాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఉదయం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా, నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కుంటున్నారన్నారు. మార్పుకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, రాబోయేది కూటమి ప్రజా ప్రభుత్వమేనని, చంద్రబాబు నాయుడుకి గిఫ్ట్‌గా చంద్ర గిరి, శ్రీకాళహస్తిలో టిడిపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. మన ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**వెంకటగిరి మేజర్ న్యూస్ :** సోమవారం వెంకటగిరి నియోజకవర్గానికి



జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 6 గంటలకు మాక్ పోలింగ్‌తో ఎన్నికల ప్రక్రియను అధికారులు మొదలుపెట్టారు. పోలింగ్ సమయం 7 గంటలు అయ్యే సరికి ఒక్కొక్కరుగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల్లో కూడా ఓటర్లు తమ ఓటు హక్కుని బాధ్యతగా వినియోగించుకున్నారు. అక్కడక్కడా చిన్న చిన్న ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గడువు సమయానికి క్యూలైన్లలో వేచిఉన్న ఓటర్లందరికి అధికారులు ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. టిడిపి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ, వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, ఇరువురితో పాటుగా ప్రధాన పార్టీల అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని ఎన్నికల సరళిని పరిశీలించారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ సమయం పూర్తయ్యే సరికి 69.20 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం వెల్లడించింది.

## గూడూరు నియోజకవర్గంలో 70.61 శాతం పోలింగ్ నమోదు

**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గంలో 70.61శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం కిరణ్ కుమార్ తెలిపారు. నియోజక వర్గంలో మొత్తం 2,45,385 ఓట్లుకు గాను పోలింగ్ ముగిసే సమయానికి గంటలకు 1,73, 128 ఓట్లు పోలైనట్లు తెలిపారు. ఇంకా ఓటర్లు క్యూ లైన్లలో బారులు తీరి ఉన్నారని వారికి ఓటు హక్కు కల్పించే వరకు సాగుతుందన్నారు. అరు గంటలకు క్యూలో ఉన్న ఓటర్లుకు ఓటు వేసే అవకాశం ఉంటుంది ఈ ఎన్నికల్లో పట్టణంలోని ఓటర్లు ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు.





## కర్ణాటక మద్యం, వాహనం స్వాధీనం.. ఒకరి అరెస్ట్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కర్ణాటక మద్యం 464 స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేసిన ట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య, ఎస్సై నాగరాజు భారతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్ ) చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్ పి. సుబ్బరాజు, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు, స్పెషల్ ఎన్‌పోర్స్ మెంట్ బ్యూరో (సెబ్ ) కార్వేటినరం స్టేషన్ పరిధిలో రాబడిన సమాచారం మేరకు వెదురుకుప్పం మండలంలోని పచ్చి కాపలం గ్రామ సమీపంలో ఒక టాటా ఏసీని తనిఖీ చేయగా 432 మద్యం బాటిల్స్ చిక్కాయి. వాటి వీలువ సుమారు రూ.54432లు ఉంటుంది. వెదురుకుప్పం మండలం తెల్లగుండ్ల పల్లి గ్రామానికి చెందిన వాహన డ్రైవర్ పేరు చొక్కా ప్రతాప్ అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసు కొనేందుకు కర్ణాటక నుండి అక్రమంగా మద్యం తీసుకొస్తుండగా పట్టుకున్నారు. ఇతని మీద కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించారు. అలాగే గోవిందవారి పల్లి గ్రామానికి చెందిన బొజ్జన్న గారి మల్లికార్జున దగ్గర కర్ణాటక నుండి తీసుకొస్తుండగా మద్యం బాటిల్స్‌ని స్వాధీన పరుచికొని కేసు నమోదు చేసి రిమాండ్‌కి పంపారు. మొత్తం-464 మద్యం బాటిల్స్, పది బాక్సుల కర్ణాటక మద్యం, ఒక వాహనం స్వాధీనం చేసున్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్స్ హెచ్.రవి, కానిస్టేబుల్స్ కార్తీక్, ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘర్షణ వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు

**- మొరాయించిన యించిన ఈవీఎం..**
**గంట ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్**
**- గుడిపాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ**
**- పలుపోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఘర్షణ వాతావరణంలో సోమవారం ఎన్నికలు జరిగాయి. మండలంలో 45 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగాయి. మండి కృష్ణాపురం పోలింగ్ కేంద్రంలో సురేష్‌పై చంద్ర అనే అతను కత్తితో దాడి చేశారు. దీంతో తీవ్ర గాయాలైన సురేష్‌ను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. గుడిపాల పోలింగ్ కేంద్రంలో టిడిపి, వైసిపి ఏజెంట్లు, కార్యకర్తలు పరస్పరం తీవ్ర దాడులు చేసుకున్నారు. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పోలింగ్ కేంద్రం వద్ద చేరుకుని గొడవలను ఆపి పోలింగ్ సజావుగా సాగించారు. అలాగే పాపిశెట్టిపల్లి పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి టిడిపి కార్యకర్తలు పరస్పరం రాళ్ల దాడిలో తెలుగు దేశం కార్యకర్తకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని పసుమంద, 197 రామాపురం, మండి కృష్ణాపురం, గుడిపాల పోలింగ్ స్టేషన్లను జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పరిశీలించారు. గుడిపాల మండలం రాసనపల్లికి చెందిన చెల్లయ్య 101 సంవత్సరాలు వయసు ఉన్న వృద్ధుడు రాసనపల్లి పోలింగ్ కేంద్రంలో తన ఓటును వినియోగించుకున్నారు. ఓటర్లు ఎండ సైతం లెక్కచేయకుండా తమ ఓటును వినియోగించుకున్నారు.







# ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని వీకోట మండలంలోని పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటే గౌడ భార్యాభర్తలు ఇద్దరూ ఉదయం వారి స్వగ్రామంలోని తోట కనుమ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి, కుటుంబ సభ్యులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండలంలోని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి కుటుంబ సభ్యులు వారి స్వగ్రామమైన కెలవాతి గ్రామంలో సోమవారం ఉదయం ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ తమ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు.



## ఎన్నికల వేళ... సరదాగా... కూల్... కూల్‌గా...



ఎన్నికల సమయం, పోలింగ్ వేళ నరాలు తెగే ఉత్కంఠ ఒక వైపు..బౌండరీలు, సిక్సర్లు బాదుతూ క్రీడా ప్రాంగణంలో కూల్‌గా క్రికెట్ ఆడుతున్న పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ.

**పలమనేరు, మేజర్‌న్యూస్...**

# వాకాడు మండలంలో 82.79 శాతం పోలింగ్



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిధిలో సోమవారం జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి 82.79 శాతం ఓట్లు పోలయ్యాయి. పరిధిలోని 36పోలింగ్ కేంద్రాలలో 30,246 అందులో మహిళలు 12,933 మంది, 12,182 మంది పురుషులు ఉన్నారు. కాగా 25,042 ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారులుతీరి ఉండడం కనిపించింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండ డంతో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడం జరిగింది.

# ఓటర్లకు రామచంద్ర ఆదర్శం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పిస్తూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో తిరుచానూరు గ్రామానికి చెందిన రామచంద్ర ఓటు హక్కును వినియోగించుకొని ఓటర్లకు ఆదర్శంగా నిలిచారు. 87 ఏళ్లు ఉన్న రామచంద్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ఇంటి వద్దనే ఉన్నారు. అయితే ఆరోగ్య కారణాల రీత్యా హెూం ఓటింగ్ విధానాన్ని వినియోగించుకోలేక పోయారు. అయితే పట్టు వదలని విక్రమార్కుడుల ఆయన తన కుటుంబ సభ్యులు సహకారంతో 287వ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. ఆరోగ్యం సంహరించడం లేదని ఎండలో వెళ్లి ఓటేస్తే ప్రాణం పోవచ్చని కుటుంబ సభ్యులు ఎంత వారించిన ససేమిరా అని ఓటు వెయ్యకపోతే బతికిన ఏమి ప్రయోజనం అని రామచంద్ర స్ట్రెచర్ మీద వెళ్లి పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేశారు. రామచంద్ర కోట్లాది మంది ఓటర్లకు ఆదర్శమని పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లు సంతోషం వ్యక్తం చేసారు. ఇలాంటి వారు ఉండటం వల్లనే సమాజం ఇంకా నిజాయితీ ఉందని, తమ ఓటు ద్వారా మంచి ప్రభుత్వాన్ని అవకాశం ఉందంటున్నారు.



## 15న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**

నారాయణవనం పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మే 15న ఉదయం 6.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించ నున్నారు. మే 21 నుండి 29వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్స వాలకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

# తిరుచానూరు సర్పంచ్ అవినీతి ఆగడాలకు హద్దులు లేవా..?



- వారిని కట్టడి చేసే వారే లేరా...!
- భక్తుల నుండి ముక్కు పిండి పార్కింగ్ డబ్బులు వసూళ్లు
రూ . కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూముల్లో ప్లాట్లు వేసి కొత్త కాలనీలు ఏర్పాటుకు అనుచరులు రంగం సిద్ధం
- నిత్యం ఇసుక గ్రావెల్‌లలో అనుచరుల దందాలు
- పట్టించుకోని రెవెన్యూ, మైన్స్ సంబంధిత అధికారులు
- సర్పంచ్ అనుచరుల నుండి రక్షణ కల్పించాలని స్థానికులు, బాధితులు మరోపక్క భక్తుల విజ్ఞప్తి

**అమరావతి, మేజర్‌న్యూస్:**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రం తర్వాత తిరుపతి జిల్లాలో చెప్పుకోదగ్గ ఆలయం తిరుచానూరు పద్మావతి ఆలయం. అలాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో తిరుచానూరు సర్పంచ్ అనుచరులు అవినీతి, ఆగడాలకు దౌర్జన్యాలకు హద్దు పద్దు లేకుండా పోతుంది. ఏకంగా రూ. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను సైతం కబ్జా చేస్తున్నారు. కబ్జా చేసిన భూముల్లో ప్లాట్లు వేసి అమ్మే పరిస్థితికి వచ్చారు. వస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ భూముల్లోనే ప్లాట్లు వేసి కోట్లాది రూపాయల అనుచరుల జోబుల్లో కి వెళు తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరోపక్క నిత్యం శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల నుండి రెట్టింపు డబ్బులు పార్కింగ్ పేరుతో ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారు. ప్రశ్నించిన భక్తులపై దాడులకు దిగుతున్నారు. అంతేకాకుండా మరోపక్క రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున ఇసుక గ్రావెల్ దందా జరుగుతున్న అటు కన్నెత్తి చూసే అధికారులే కరువయ్యారు. ఆ పంచాయతీలో ఇంత జరుగుతున్న అటు సంబంధిత రెవెన్యూ మైన్స్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై పలు అనుమానాలు కలుగుతు న్నాయి. స్థానికులు బాధితులు అమ్మవారి భక్తులు తెలిపిన వివరాల మేరకు... తిరుచానూరు పంచాయతీ పరిధిలో సర్పంచ్ అనుచరులు పక్క ప్లాన్ ప్రకారం క్రింది స్థాయి రెవెన్యూ సిబ్బంది ని భయభ్రాంతులకు గురి చేస్తూ వారి నుంచి పంచాయతీ పరిధిలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో తెలుసుకొని అటు పెమట ప్లాన్ ప్రకారం ఆ భూములను కబ్జా చేస్తున్నారు. ప్రధానంగా ముళ్ళపూడి పాడిపేట తదితర ప్రాంతాల్లోరూ . కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు ఇప్పటికే కబ్జాకు గురయ్యాయి గురి అవుతున్నాయి. అలాగే. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తుల నుండి పార్కింగ్ పేరుతో రెట్టింపు డబ్బులను వసూలు చేస్తున్నారు. ప్రశ్నించిన వారిపై దౌర్జన్యంగా సర్పంచ్ అనుచరులు దాడికి కొన్ని సందర్భాల్లో వారిని గాయపరిచి ఆసుపత్రి పాలు చేసిన సంఘటనలు కూడా అనేకం. ఉన్నాయి అని బాధితుల నుంచి వినిపిస్తున్న సమాచారం. అంతే కాకుండా అడ్డొచ్చిన వారిని చితగ్గొడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మరోపక్క రాత్రి పగలు అనే తేడా లేకుండా స్వర్ణముఖి నది నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుక ఏరులై పారుతున్న సర్పంచ్ అనుసరులని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇంకొక పక్క తిరుచానూరు కి సంబంధించిన చెరువులో మట్టిని ఓ ప్రైవేటు వ్యక్తికి కట్టబెట్టి అతని నుండి సర్పంచ్ అనుచరులు డబ్బులు వసూలు చేస్తూ దందా చేస్తున్నారు. ఇటు స్థానికలను అటు అమ్మవారి భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ నిత్యం వారిని నరక వేదన చేస్తున్న సర్పంచ్ అనుచరులను అటు రెవెన్యూ ఇటు మైన్స్ అధికారులు పట్టించుకోక నిద్రమత్తులో ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు బాధితులు అమ్మవారి బాధిత భక్తుల నుంచి వినిపిస్తున్న ఆరోపణలు. సర్పంచ్ అనుచరులు చేస్తున్న ఆగడాలు దౌర్జన్యాలపై సంబంధిత రెవెన్యూ మైన్స్ అధికారులు తగు చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేసి అమ్మవారి భక్తులకు అండగా నిలబడతారని ఆశిద్దాం.

**మరిన్ని పూర్తి వివరాలతో 2వ భాగంలో...**





సత్యవేడు నియోజకవర్గం తొండూరు పంచాయతీలో
పోలింగ్ నెంబర్ 80 మరియు 81లో ప్రశాంతంగా ఓటువేయడానికి బారులు తీరిన ఓటర్లు

## మండలంలో 79శాతం పోలింగ్

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సాధారణ సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో 79% పోలింగ్ నమోదు అయ్యిందని తహసీల్దార్ కె వి ఆర్ వి ప్రసాద్ రావు తెలిపారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. చెంబేడు పోలింగ్ బూతులలో ఈ వి యం లు 2 గంటలు పని చేయక ఆలస్యంగా పోలింగ్ ప్రారంభించారు. రావులపాడు, అర్లపాడు పోలింగ్ బూతులలో ఇరువురు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మిగతా పోలింగ్ బూతులలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

## బోసుపోయిన తిరునగర రోడ్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని ఓటు వేసేందుకు ప్రజలు నగరంలోని వ్యాపార వాణిజ్య సముదాయాలను స్వచ్ఛందంగా మూతి వేశారు. దీంతో తిరుపతిలోని ప్రధాన గాంధీరోడ్డు, వివి మహల్ రోడ్డు, నగరంలోని రోడ్లు ప్రజలు లేక బోసి పోయాయి. ఉదయం నుంచే ప్రజలందరూ స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి తమ ఓటు హక్కును వినియోగించేందుకు వెళ్లారు. దీంతో నగరంలోని రోడ్లన్నీ ఖాళీగా కనిపించాయి.



### చెదురుముదురు సంఘటనలు మినహా

# ప్రశాంతంగా ఓటింగ్ పక్రియ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో 19 గ్రామపంచాయతీలలో చెదురు మొదురు సంఘటనలు మినహా ప్రశాంతముగా సాగిన ఓటింగ్ పక్రియ. దుర్గసముద్రంలో మధ్యాహ్నం నుండి ఈ.వి.యంలు మోరాయించినా ఓటర్లు మాత్రం క్యూలైన్లో నిల్చునే ఉన్నారు.అలాగే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ఓటర్లను వాడు, వీడు అనడంతో చిన్నపాటి గొడవ జరిగింది. అలాగే దాదేపల్లిలో ఓ యువకుడు తమ ఓటు గల్లంతైనదని హంగామా శృష్టించాడు.నాయకులు సర్దిచెప్పడంతో వెనుతిరిగాడు.పరికిదొన పంచాయతీలో ఈ.వి.యంలు మోరాయించడంతో ఓటర్లు అవస్థలు పడ్డారు. ఏది ఏమైనా చెదురు మొదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగక పోవడంతో ఇటు అధికారులు, అటు రాజకీయ నాయకులు ఉపిరిపీల్చుకున్నారు.



## మద్యం కోసం పడి కాపులు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మే 11న సాయంత్రం 7 గంటల నుంచి 13 సాయంత్రం 7 వరకు మద్యం దుకాణాలను మూసివేయనున్నా నిర్ణయంతో మే 13న సాయంత్రం ఏడున్నర గంటలో కూడా మద్యం దుకాణాలు తెరవకపోవడంతో రేణిగుంట బస్టాండ కూడలి వద్ద ఉన్న మద్యం దుకాణం వద్ద ఎప్పుడెప్పుడు తెరుస్తారా అని మద్యం ప్రియులు పడికాపులు కాస్తున్నారు. ప్రధాన రహదారి అయినటువంటి ప్రాంతంలో మద్యం బాబులు వేచి ఉన్న ఘటనను చూసి పలువురు నవ్వుకుంటూన్నారు.



## పోలింగ్ సరళిపై మంత్రి పెద్దిరెడ్డి ఆరా

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం జరుగుచున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పుంగనూరు నియోజక వర్గ వైకాపా అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరుకు వెళ్తూ మార్గమధ్యంలో గల పుదిపట్లలో ఉన్నటువంటి చౌడేపల్లి మండల జడ్పిటీసి నడింపల్లి దామోధర్ రాజు, మండలాధ్యక్షులు కూంపర్తి అంజిబాబులను మండలంలో జరుగుతున్న ఓటింగ్ సరళిపై ఆరా తీశారు. అందుకు వారంతా సౌఖ్యంగానే జరుగుతుందని సమాధానం ఇచ్చారు. అయితే ప్రస్తుతం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి యాబై వేలు పైచిలుకు మెజారిటీ ఖాయమని, జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు అన్నారు.



## ఓటును సద్వినియోగం చేసుకున్న యువత

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పాకాల మండలం అచ్చం అగ్రహారం, కే వడ్డేపల్లి పంచాయతీల నందు సోమవారం జరిగిన అసెంబ్లీ పార్లమెంటరీ ఎన్ని కలలో పెద్ద ఎత్తున యువత ఓటును సద్వినియోగం చేసుకోవడం జరిగింది.



### మృత్యుంజయశ్వర స్వామి

## బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు సోమవారం అంకురార్పణ జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి విశేష అభిషేకము అలంకరణ చేసిన తర్వాత గణపతి పూజ అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 13న మొదలై 25వ తేదీతో ముగుస్తుంది. 20వ తేదీన రథోత్సవం నిర్వహించడం జరుగుతుంది.



## ఓటు హక్కును వినియోగించుకున్న బోస్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌విఎస్ సుభాష్ చంద్రబోస్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన ఉదయమే వెళ్లి క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఆయన కొన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం పలువురు తాజా మాజీ ప్రజాపతినిధులు. రాజకీయ పార్టీల ప్రముఖులు తమ ఓటు హక్కును సంబంధిత పోలింగ్ స్టేషన్‌లలో వినియోగించుకున్నారు. తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతుగుంట రాజేష్ నాయుడు, శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవి.నాయుడు, జనసేన ఇంఛార్జి వినుత కోటా, బిజెపినేత కోల ఆనంద్ కుమార్, దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, వైయస్సార్ పార్టీ నాయకులు, సామాను శ్రీధర్ రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థులు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం మొత్తం ఉదయం నుండి నాలుగు మండలాలలో అన్ని బూత్‌లను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.







## బీజేపీ మండలాధ్యక్షులు నాగరాజుపై దాడి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ బూతు నెం. 28, అక్కుర్తిలో శ్రీకాళహస్తి రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కూనాటి నాగరాజుపై మూకుమ్మడిగా వైఎస్ఆర్‌సీపీ నాయకులు డాక్టర్ మణి, వలంటీర్ విజయ్, దాసు చలపతి స్థానికేతరులు, జగదీష్, కాటయ్య తదితరులు తీవ్రంగా నగరాజుపై తీవ్రంగా దాడి చేశారు. స్థానికేతర్లు పోలింగ్ బూతులో ప్రవేశించినందుకు ప్రశ్నించినందు 28 పోలింగ్ బుతుకేంద్రానికి ఎన్నికల ఏజెంట్ గా ఉన్న బీజేపీ నాయకులు కునాటి నాగరాజును బలవంతంగా దూరంగా బయటకు తీసుకుని వెళ్లి తీవ్రంగా వైస్సార్సీపీ వాళ్ళు డాడీ చేశారు. నాగరాజు లేవలేని పరిస్థితులలో స్థానికులు వచ్చి, వైద్యం కోసం ప్రశ్నించేటప్పుడు పోలీసు అధికారి రూరల్ సిఐ కె.అజయ్ కుమార్ నేతృత్వంలో బాధితులపై లాఠీ చార్జ్ చేసి భయపెట్టడం జరిగింది. అది తెలుసుకున్న రాష్ట్ర బీజేపీ కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ చేరుకుని, నాగరాజును పరామర్శించారు. నాగరాజుపై జరిగిన దాడీని తీవ్రంగా ఖండించారు. అనంతరం సంబంధిత రూరల్ సిఐ కె.అజయ్ కుమార్‌పై తగుక్రమశిక్షణ చర్యలు తీసుకోవా లని, నాగరాజుపై దాడికి చెందిన వైస్సార్సీపీ రౌడీ మూకలను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ అధిష్టానానికి కూడా తెలిపారు. వారు మాట్లాడుతూ సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు కోరారు.



# చెదురుముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చిదురుమదురు సంఘటన మినహా వెదురుకుప్పం మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. వెదురు కుప్పం మండలంలో 42 పోలింగ్ కేంద్రాల్లో మాంబేడు పోలింగ్ కేంద్రంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. సుమారు రెండు గంటలపాటు క్యూ లైన్‌లో నిరీక్షించినప్పటికీ ఓటు హక్కును వినియోగించు కోలేకపోవడంతో పలువురు అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈవీఎంలు స్లోగా పనిచేయడంతో సమస్య వచ్చిందని అధికారులు అంటున్నట్టు సమాచారం. వెదురు కుప్పం తాసిల్దారు జయంత్ కుమార్ విషయం తెలుసుకుని పరిస్థితిని చక్కబెట్టే ప్రయత్నం చేశారు. పోలీసులు లాఠీచార్జి చేసే పరిస్థితి వచ్చింది. 6 గంటలకు పోలింగ్ కేంద్రం గేట్లు వేసి లోపల ఉన్న వారిని ఓట్లు వేసే విధంగా చర్యలు చేపట్టారు. రాత్రి 7:30 గంటల పైగా ఓటింగ్ జరిగింది. తిప్పి నాయుడు పల్లి, గంటా వారి పల్లి, మొండి వెంగనపల్లి, దేవళం పేట పోలింగ్ కేంద్రాల్లో చీదురు మధుర సంఘటనలు చోటు చేసుకోవడంతో పోలింగ్ కొద్ది సమయం నిలిచి పోయింది. తదుపరి చర్యలు చేపట్టడంతో రాత్రి 7:30 గంటలకు పైగా పోలింగ్ జరిగింది. పెరుమాళ్ పల్లి, పోలింగ్ కేంద్రంలో శతాధిక వృద్ధుడు నరసింహారెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నాడు. బయట ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఓటు హక్కును వినియోగించుకోవడానికి తరలివచ్చి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగినట్లు వెదురు కుప్పం తహసిల్దారు జయంత్ కుమార్ వెల్లడించారు.







## నేతలు ఎన్నికల సరళి పరిశీలన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మంగళవారం తిరుపతిలో జరిగిన పోలింగ్‌ను ఎన్డీఏ కూటమి నేతలు పరిశీలించారు. నగర పరిధిలోని 14, 17, 22 డివిజన్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి దొంగ ఓట్లను అడ్డుకున్నారు. ఈ కార్యక్ర మంలో తిరుపతి ఎన్నికల పరిశీలకులు కూరగాయల లక్ష్మీపతి, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్, వెన్నెల కృష్ణ, బిజెపి నాయకులు శివారాయల్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న సుగుణమ్మ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని తిరుపతి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఓటు హక్కును వినియోగించు కున్నారు. నగర పరిధిలోని 39వ బూత్‌లో ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో బివి కీర్తి కూడ ఓటు వేశారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న నరసింహయాదవ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంగళవారం కెనడీ నగర్ ఓల్డ్ తిరుచానూరు రోడ్డులోని తమిళ్ స్కూల్ బూత్ నెంబర్ 137 లో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## ఆర్‌సి.పురంలో ప్రశాంతంగా పోలింగ్

# 90 శాతం పోలింగ్ నమోదు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఆర్.సి.పురంలో ప్రశాంత వాతావరణంలో సోమవారం పోలింగ్ 90 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఆర్వో ఉషారాణి తెలిపారు. ఉదయం అనుపల్లి, నెత్త కుప్పం, కమ్మ కండ్రిగ, నెన్నూరు పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మిరాయించడంతో అర్థగంట ఆలస్యంగా ఏడు గంటల 30 నిమిషాలు పోలింగ్ ప్రారంభం అయంది. దీనితో తోపులాటలు చోటు చేసుకున్నాయి. ఓటర్లు ఉదయాన్నే బారులు తీరి ఓటు వినియోగించుకోవడానికి ఉత్సాహం చూపారు. అత్యధికంగా అత్యల్పంగా, నమోదు అయింది. కాగా అనుప్పల్లి, సికె.పల్లి, బొప్పరాజు పల్లి, నూతుగుంటపల్లి, సి.రామాపురం, పోలింగ్ కేంద్రాలలో చేదురుబదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో పోలింగ్ ఆఫీసర్లు పోలీస్ బలగాలు, తదితరులు పాల్గొన్నారు.



# నగరిలో పోలింగ్ ప్రశాంతం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో సోమవారం జరిగిన సార్వత్రికి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు భారీ స్థాయిలో ఐదు మండలాల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎండ దృష్టిలో పెట్టుకొని 6.00 గంటలకల్లా క్యూలో ఓటు వేయడానికి క్యూ కట్టారు. నియోజకవర్గ స్థాయిలో సాయంత్రం 6.00 గంటలకు 80 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కున్నారు. అధికారులు ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండ చర్యలు తీసు కున్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా బందోబస్త్ నిర్వహించారు. నగరి మున్సిపాలిటీ కరకంతాపురం బూత్ నందు ఓటింగ్ సరళిని నగరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పరిశీలించారు. అలాగే నగరి మున్సిపల్ ఆఫీసులో ఓటింగ్ సరళిని మంత్రి రోజా పరిశీలించారు.





# శాంతిపురంలో ప్రశాంతంగా ఎన్నికలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన ఎన్నికలలో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఉదయం నుండే వేచివుండి వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. మునుపటి ఎన్నికల కన్నా ఈసారి జరిగిన ఎన్నికల పోలింగ్ శాతం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అక్కడక్కడ పోలింగ్ కేంద్రాలలో చెదురు ముదురు సంఘటనలు తప్ప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియ కాస్త ఆలస్యంగా మొదలయ్యాయి, కొన్ని పోలింగ్ కేంద్రాలలో రాత్రి 9 గంటల దాకా కూడా ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. చాలా వరకు ప్రజలు ఉత్సాహంగా ఓపికతో వారి యొక్క ఓటును పోల్ చేశారు. మండలంలో టిడిపి, వైసీపీ పార్టీల మధ్య నే ఎక్కువగా పోటీ జరిగింది. ఇరు పార్టీల నాయకులు వారి యొక్క శాయశక్తుల ప్రజలకు అభివాదం చెబుతూ వారు యొక్క అమూల్యమైన ఓటును వారి వారి పార్టీ గుర్తులపై వేయాలని ప్రజలను కోరారు. ఇరుపాటి నాయకులు వారి యొక్క అభ్యర్థులే గెలుస్తామని ధీమాతో ఉన్నారు.




# పలమనేరులో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేర్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో జరిగిన ఎన్నికల్లో ప్రశాంతంగాఆర్డీవోమనోజ్ రెడ్డి పర్యవేక్షణలో ఎన్నికలు ముగిసాయి. ఉదయం నుండే ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎన్నికల కేంద్రం వద్ద బారులు తీరారు. కొద్దిసేపు అక్కడక్కడ ఈవీయంలో మొరాయించిన వాటిని తిరిగి పునర్ ప్రారంభించారు. మరికొన్ని చోట్ల టిడిపి వైసిపి నాయకులు కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. పలమనేరు సీఐ చంద్రశేఖర్ శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు జరిగేటప్పుడు ఇలాంటి ఘర్షణలు పడడం మంచి పద్ధతి కాదనిసర్ది చెప్పి పోలీసులు పంపి వేశారు. చిత్తూరు 74.93 శాతం కుప్పంలో 75.78 శాతం ఓట్లు పోలయ్యాయి. పూతలపట్టు 77.17 శాతం ఓట్లు పోలయ్యాయి. పలమనేరు 72.33 శాతం ఓట్లు పోలయ్యాయి. గంగాధర్ నెల్లూరు 79.90 శాతం ఓట్లు పోలయ్యాయి. నగిరి 76.81 శాతం ఓట్లు పోలయ్యాయి. పుంగనూరు 74.09 శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.






## ఓటు హక్కును వినియోగించుకున్న మేయర్, కమిషనర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని మేయర్ డాక్టర్ శిరీష మంగళవారం టిపి ఏరియాలోని బూత్ నెంబర్ 89 లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని మంగళవారం జరిగిన ఎన్నికలలో తిరుపతి నియోజకవర్గ ఎన్నికల అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ అకారపల్లి పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పోలింగ్ స్టేషన్ వద్ద లాఠీతో హల్చల్... వృద్ధురాలి తలకు గాయం



నాయుడుపేట ఎస్సై గోపీనాథ్ అత్యుత్సాహం వృద్ధురాలి తలకు గాయం

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** మండలంలోని అన్నమేడులో సోమవారం జరిగిన పోలింగ్ సందర్భంగా నాయుడుపేట ఎస్సై లాఠీతో గోపీనాథ్ అత్యుత్సాహం ప్రదర్శించడంతో ఒక వృద్ధిరాలి తలకు గాయం అయింది. అన్నమేడు గ్రామానికి చెందిన ఎస్.కె. జులేఖాబీ(68)అనే వృద్ధురాలు ఓటు వేసే ఉద్దేశంతో లైన్లో నిలబడి ఉండగా నాయుడుపేట ఎస్సై గోపీనాథ్ లాఠీతో అత్యుత్సాహం ప్రదర్శించడంతో ఆమె తలకు తలకు బలమైన గాయం అయింది. సంఘటన జరిగిన వెంటనే గ్రామస్తులు ఆమెను నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ.చికిత్స అందించారు. ఎస్ఐ దురుసు ప్రవర్తనపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికలను ప్రశాంతంగా, సవ్యంగా నిర్వహించాలన్న ఎన్నికల సంఘం ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఎస్ఐ లాఠీ చార్జ్ చేయడం ఓ వృద్ధురాలిని ప్రమాదంలో పడేసింది. గ్రామస్తులంతా ఎస్సై పై తిరగబడడంతో అక్కడి నుండి పలాయనం చిత్తగించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణ

### - జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు పోలీసు సిబ్బంది కృషి చేశారని జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు తెలిపారు. సోమవారం ఉదయం ఏడు గంటల నుండి మొదలైన పోలింగ్ ప్రక్రియలో బాగంగా పూతలపట్టు నియోజకవర్గం లోని అగ్రహారం పోలింగ్ బూత్ ను పూతలపట్టు మండలం లోని పోలింగ్ బూత్ ను జిల్లా కు వచ్చిన స్పెషల్ ఆఫీసర్ ఈశ్వర రావు తో సందర్శించిన ఎస్పీ మణికంఠ చందోలు పరిశీలించారు. పోలింగ్ జరిగే పద్ధతిని సమీక్షించిన జిల్లా ఎస్పీ పోలింగ్ బూత్ లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు సిబ్బందికి సూచనలు చేస్తూ పోలింగ్ ప్రదేశాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా చూడాలని, 100 మీటర్ల పరిధిలో ఓటు హక్కు వినియోగించుకునే వారు మాత్రమే ఉండాలని, ఏదైనా సమస్యలు లేదా గొడవలు వస్తాయేమో అని అంచనా వేయాలని అటువంటి పరిస్థితి ఎదురయ్యే అవకాశాలు ఉన్నప్పుడు సంబందిత ఏరియా స్ట్రైకింగ్ ఫోర్సు, రూట్ మొబైల్స్ సంబందిత అధికారికి ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. దీని వలన ఓటర్లకు శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా నిలువచేయువచ్చునని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది అందరు తమ విధులను జాగ్రత్తగా నిర్వహిస్తున్నారని ఇలానే సాయంత్రం పోలింగ్ ముగి సేవరకు అప్రమత్తతతో ఉద్యోగం నిర్వర్తించాలని తెలి పారు.



పోలింగు రోజున జిల్లాలో ఏవైనా సమస్యలు ఉత్పన్నమయితే వెంటనే డయల్ 100 లేదా జిల్లా పోలీసు వాట్సాప్ నంబర్ 9440900005 లకు సమాచారం చేరవేయాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# పోలింగ్ నిర్వహణ అస్తవ్యస్తం

- కేంద్రాల వద్ద కానరాని పోలీసు భద్రత
- పలుచోట్ల వైసీపీ, టిడిపి కార్యకర్తల కవ్వింపు
- మొరాయించిన ఈవీఎంలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణ అస్తవ్యస్తంగా సాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ భద్రత కరువవడంతో పలుచోట్ల వైసీపీ, టీడీపీ కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల ఎదుటే కవ్వింపులకు దిగారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి క్యూ లైన్లలో నిలబడ్డ ఓటర్లను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారు. దీంతో చాలాచోట్ల వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య మాటలు యుద్ధం, వాగ్వాగ్గం, తోపులాట, దాడులు, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తొట్టంబేడు మండలంలోని లింగమనాయుడు పల్లిలో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లాలని ప్రయత్నించిన ఓ టీడీపీ నేతపై వైసిపి కార్యకర్తలు దాడి చేశారు. అదే మండలంలోని బసవన్నగుంటలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు అర్థగంట పాటు పోలింగ్ ఆగిపోయింది. బోనుపల్లిలో భద్రతా లోపం కారణంగా వైసిపి, టిడిపి కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్దకు చొచ్చుకొని రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల బారికేడ్ విధానాన్ని పోలీసులు అమలు చేయకపోవడంతో ఈ పరిస్థితులు తలెత్తాయి. శ్రీకాళహస్తి మండలంలోని పుల్లారెడ్డి కండ్రిగలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది. శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరిశీలించారు. సుమారు 50 మందికి పైగా ఓటు వేసిన వ్యక్తులకు చేతి వేలిపై ఇంకు పెట్టలేదనీ, ఆ విషయాన్ని ఎన్నికల అధికారులే ఒప్పుకున్నారని మీడియా ముఖంగా తెలియజేశారు. దీన్ని బట్టి చూస్తే వారంతా దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నం చేసినట్లుగా తెలుస్తోందనీ, దీనిపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి ప్రతి స్పందిస్తూ వైసీపీ సీనియర్ నేత, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఓటింగ్ సరళి చాలా ప్రశాంతంగా జరుగుతోందనీ, దీన్ని ఓర్వలేని సుధీర్ రెడ్డి దొంగ ఓట్ల నాటకం ఆడుతూ ప్రజల్ని, మీడియాని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. దీంతో సమీపంలో ఉన్న టిడిపి కార్యకర్తలు జై సుధీర్ రెడ్డి అంటూ నినాదాలు చేయడంతో, ప్రతిగా వైసీపీ కార్యకర్తలు జై మధుసూదన్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఒకరి వైపు ఒకరు కవ్వింపులకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరుపార్టీల కార్యకర్తలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న సుధీర్ రెడ్డి తిరిగి అదే పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకోవడంతో మరింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సీఐ నరసింహారావు ఇరు వర్గాలకు సర్దుచెప్పి అక్కడి నుంచి పంపేశారు. పలు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించకపోవడంతో మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వచ్చింది. నీడ, నీరు సౌకర్యం లేక ఓటర్లు ఇబ్బంది పడ్డారు.

## హౌస్ అరెస్ట్ పై కామిరెడ్డి ఫైర్ : నెలవల పై ఘాటైనా విమర్శలు



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** సాధారణ సార్వాత్రిక ఎన్నికల్లో హౌస్ అరెస్ట్ కు గురైన ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజలు వైస్సార్సీపీకి అనుకూలంగా సిఎం జగన్ మెహన్ రెడ్డి మీద అభిమానంతో ప్రజలు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకుంటే అదిచూసి ఓర్వలేని తెలుగుదేశం పార్టీ నాయకులు వైసీపీ నాయకులు మీద అవాక్కులు చవాక్కులు పేలుస్తున్నారని వారు మండిపడ్డారు. మండలంలో నాయకులు ఎవరూ తిరగకూడదు అని హౌస్ అరెస్టులు చేయించిన మీకు అంత భయం ఎందుకయ్యా నెలవల సుబ్రహ్మణ్యం అంటూ ఘాటైన విమర్శలు చేశారు. అదేవిదంగా రానున్న ఎన్నికల ఫలితాలలో మండలంలో వైస్సార్సీపీ క్లీన్ స్వీప్ చేస్తుందని వారు తెలిపారు. ఎన్నికల ఫలితాలలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైకాపా జెండా రెపరెప లాడుతుందాని, టీడీపీ, జనసేన పార్టీ బీజేపీ బంగాళఖాతాంలో కలిసిపోవడం ఖాయమని వారు అన్నారు.

## బ్రాహ్మణ కాలువలో ఇరువర్గాల మధ్య ఘర్షణ గాలిలోకి కాల్పులు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని రావిళ్ల వారి పల్లి పంచాయతీ బ్రాహ్మణ కాలువలో సోమవారం జరిగిన సాధారణ ఎన్నికలలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది, ఈ నేపథ్యంలో బిఎస్ఎఫ్ బలగాలతో గాలిలోకి నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు. స్థానికుల వివరాల మేరకు రావిళ్ళవారిపల్లికి చెందిన మాధవ నాయుడు భార్యతో కలసి ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. వైఎస్ఆర్సిపి ఏజెంట్ రవీంద్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో గొడవలు ప్రారంభం అయ్యాయి, దీనితో రావిల్లవారిపల్లి గ్రామస్తులు బ్రాహ్మణ కాలువ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు దాడికి దిగారు. దీనితో పోలీసులు రంగ ప్రవేశం చేసి ప్రశాంతత వాతావరణంలో నెలకొల్పి యధావిధిగా పోలింగ్ ప్రక్రియను జరిపించారు. ఈ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, పులివర్తి నానిలు సంఘటన స్థలానికి చేరుకుని కార్యకర్తలకు భరోసా కల్పించారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116